# నేటి సీఎం రేవంత్ రెడ్డి నిర్మల్ పర్యటన రద్దు



### డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి)**

ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ పట్ట బద్రుల, ఎమ్మెల్సీ ఎన్నికల ప్ర చారంలో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి పర్యటన రద్దయినట్లు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీహరి రావు తెలి పారు. సోమవారం నిర్మల్, ని జామాబాద్, కరీం నగర్, మం చిర్యాల్ జిల్లాలో పట్టబద్రుతో సీఎం సమావేశం నిర్వహించ నున్న నేపథ్యంలో కాంగ్రెస్ నా యకులు అన్ని ఏర్పాట్లు చేశా రు. అయితే అనివార్య కారణా ల వలన నిర్మల్ పర్యటన రద్ద యినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్య క్షులు కూచాడి శ్రీహరి రావు ఆదివారం తెలిపారు.


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఆదిలాబాద్

మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్

సోమవారం | 24 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 6






- మూడు ఎమ్మెల్సీ పదవుల ఎన్నికల్లో బీజేపీ దె గెలుపు
- కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్ల ప్ర జలు అసంతృప్తితో ఉన్నారు
- గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు విస్మరించారు
- ఆరోగ్యారంటీల అమలు పక్క న పెట్టారు
- గత బిఆర్ఎస్ పాలనను కాంగ్రె స్ అనుసరిస్తోంది
- అప్పుల తోనే ప్రభుత్వాన్ని నెట్టుకొస్తున్నారు
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలం గా ణలోనూ బిజెపి ప్రభుత్వం
- శాసనమండలిలో ప్రశ్నించే గొం తుకలను గెలిపించండి
- డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

## స్థానిక సంస్థల ఎన్నికల్లో...

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు తాము కల్పిస్తాం ...

2 లో..

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదిలాబాద్ ఎంపీ జి. నగేష్



**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి)**

బిజెపి ఎమ్మెల్సీ అభ్య ర్థులను మొదటి ప్రాధా న్యత ఓటు వేసి గెలిపించా లని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, అదిలాబాద్ పార్ల మెంట్ సభ్యులు గోడం నగేష్ అన్నారు. ఆది వారం అదిలా బాద్ పట్టణంలోని పంచవటి హోటల్లో పట్టణ ప్రముఖులు, మేధావుల తో ఉపా ద్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమర య్య, పట్ట బద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి లకు మొద టి ప్రాధాన్యత ఓటు వేయాల ని, ప్రజా సమస్యలపై పోరాడే నాయకత్వం ఉన్న బిజెపి పార్టీ అభ్య ర్థులు, ఉపాధ్యాయ సమ స్యలపై, నిరుద్యోగుల సమ స్యలు పై పోరాడుతారని అ న్నారు. ఈ కార్యక్రమంలో అది లాబాద్ శాసనసభ్యులు పా యల్ శంకర్, సిర్పూర్ శాసన సభ్యులు డా.పా ల్వాయి హరీ ష్ బాబు, జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానందం, నిర్మల్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రితీ ష్, రాష్ట్ర కార్యదర్శి సుహాసిని రెడ్డి, జిల్లా నాయకులు దారట్ల జీవన్, ఘటిక క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



- అర్ధాంతరంగా నిలిచిపోతున్న అభివృద్ధి పనులు
- ఆవిరై పోతున్న కోట్లాది రూపాయల ప్రజాధనం

# అమృత్ 2.0 అందని ద్రాక్షేనా...

2 లో..

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు తాము కల్పిస్తాం ...

*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి)*



బిసి రిజర్వేషన్ లకు కట్టుబడి తాము కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు తప్పకుండా రిజర్వేషన్లు కేటా యిస్తామని కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి స్పష్టంచేశారు. కాంగ్రెస్ ప్రభు త్వం ప్రజా సమస్యల పరిష్కా రంలో పూర్తిగా విఫలమైందని ప్రజలంతా బిజెపి వైపు చూస్తు న్నారని పేర్కొ న్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అను సరిస్తుందని,అప్పులు చే యనిది ఏ సమస్యను కూడా పరిష్కరించడం లేదని ఆయన పేర్కొన్నారు. అప్పు లేనిది స మస్య పరిష్కరించే దిశలో ప్ర భుత్వం లేదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చి దాదాపు ఎనిమిది లక్షల కోట్లు అప్పు చేశారని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూ డా అప్పుల కోసం వేట సాగి స్తోందని, తెలంగాణను పూర్తి గా అప్పుల రాష్ట్రంగా మార్చే స్తున్నారని విమర్శించారు. గత ఎన్నికల ముందు 420 హామీ లు ఇచ్చి ఒక్క సమస్యలు కూ డా పరిష్కరించ లేదని 6 గ్యా రంటీల పేరుతో ప్రజలను మో సం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆయన విమర్శించా రు. వంద రోజుల్లో ఆరు గ్యా రంటీలు అమలు పూర్తి చేస్తా మని పేర్కొన్న కాంగ్రెస్ ప్రభు త్వం14 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు 6 గ్యారంటీల ఉసేలేదని ఆయన పేర్కొన్నా రు. ఎప్పుడు కూడా అప్పుల కోసమే పాకు లాడుతున్నారు తప్ప రాష్ట్రాన్ని ఒక క్రమ పద్ధ తిలో అభివృద్ధి పరుస్తామన్న చిత్తశుద్ధితో చేయడం లేదని పేర్కొన్నారు. తెలంగాణలో పాలన ఇలాగే కొనసాగితే ఆర్థిక సంక్షోభం ఏర్పడే అవకాశాలు ఉన్నా యని, ఆయన ఆం దోళ న వ్యక్తం చేశారు. పాలన ఎటు వైపు దారితీస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని పేర్కొన్నా రు. తెలంగాణ రాష్ట్రంలో నాలుగు విద్యుత్ సంస్థలకు వే లాది కోట్ల బకాయిలు ఉన్నా యని, తెచ్చిన అప్పులు వడ్డీల కే సరిపోతున్నాయని, అభివృ ద్ధి,సంక్షేమం ఏలా చేస్తారని ఆయన పేర్కొన్నారు. సింగరేణి సంస్థకు కూడా 19480 కోట్ల పైనే విద్యుత్ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని అన్నారు. విద్యుత్ సంస్థలు దీనస్థితిలో ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రజలు మార్పును కోరుకున్నారు కానీ ఏమాత్రం మార్పు రావడం లే దని, బిఆర్ ఎస్ ప్రభుత్వం అ వలంబించిన తీరునే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అవలంబి స్తోందని, రాష్ట్రంలో కేవలం జెండాలు మారాయి తప్ప పా లన ఏమాత్రం మారలేదని వి మర్శించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి కంపె నీలు ఏమాత్రం ఆసక్తి చూపడంలేదని, ఉన్న కంపెనీలు వెళ్లిపోయే స్థితిలో ఉన్నాయ ని, పెట్టుబడులు పెట్టే కంపెనీ లను బెదిరింపులకు గురి చేస్తున్నారని, ఇదివరకే రియల్ ఎస్టే ట్ రంగం పూర్తిగా కుదేలైపో యిందని ఆయన వాపోయా రు. ఫార్మా కంపెనీలు కూడా తీ వ్ర భయాందోళనలో ఉన్నాయ ని అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి పాలననే ప్రజలు కోరు కుంటున్నారని, కాంగ్రెస్ పాలన ను పూర్తిగా విస్మరిస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి అన్ని రాష్ట్రాలలో గెలుపు దిశ గా పయనిస్తుందని, కొత్త రా ష్ట్రాలతో పాటు కాంగ్రెస్ పాల నలో ఉన్న రాష్ట్రాలలో కూడా బిజెపిని ప్రజలు గెలిపిస్తున్నా రని అన్నారు. రేవంత్ రెడ్డి విసి రిన సవాల్ ను తాము తప్పకుండా స్వీకరిస్తున్నామని, వ చ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నామని, ఇదివరకే 50% పైగా బీసీలకు తాము పార్టీ పదవులు ఇచ్చా మని పేర్కొన్నారు. ఇటీవల చే పట్టిన కుల గణన సక్రమంగా లేదని, బిసి జనాభాను తక్కు వ చూపిస్తున్నారని సంఘాలు ఆరోపిస్తున్న దృష్ట్యా క్షేత్ర స్థాయి లో సర్వే జరగవలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నా రు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభ ద్రులు, ఉపాధ్యాయ సంఘాలు బిజెపి అభ్యర్థులను గెలిపిం చేందుకు తహ తలాడుతున్నారని, రాష్ట్రంలో మూడు ఎమ్మె ల్సీ స్థానాలకు జరిగే ఎన్నికల్లో బిజెపి తప్పకుండా గెలుస్తుం దని ఆయన ధీమా వ్యక్తం చేశా రు.వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలో కూడా బిజెపి అధికారం తప్పకుండా చేపడు తుందని, ఆ దిశలో ఇప్పటి నుంచే ప్రయత్నాలు జరుగుతు న్నాయని పేర్కొన్నారు. తెలం గాణలోనూ డబుల్ ఇంజన్ సర్కార్ నే కోరుకుంటున్నారని, దేశవ్యాప్తంగా కూడా బిజెపి ప్ర భుత్వ పాలనను సమర్థిస్తు న్నారని ఆయన పేర్కొన్నారు. నరేంద్ర మోడీ పాలన పట్ల ఏ మాత్రం అసంతృప్తి లో లేరని, ఇప్పటి వరకు కూడా ఏ ఒక్క అవినీతి ఆరోపణ లేదని ఆ యన పేర్కొన్నారు. సుస్థిర పాలన కేవలం బిజెపి తోనే సాధ్య మవుతుందని ప్రజలు గ్రహిస్తు న్నారని అన్నారు.దేశంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే అమలవుతు న్నాయని, రాష్ట్ర పథకాలు ఏ మాత్రం అమలు కావడం లేద ని ఆయన పేర్కొన్నారు. గ్రామీ ణ ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వ రోడ్లు పూర్తిగా అధ్వాన్నంగా ఉ న్నాయని, కేంద్ర ప్రభుత్వ రోడ్ల కు రాష్ట్ర ప్రభుత్వ రోడ్లను పరి శీలించి చూడాలని ఆయన పే ర్కొన్నారు. గత కరోణా సమ యంలో కేంద్రప్రభుత్వం ప్రారంభించిన ఉచిత బియ్యం పం పిణీ ఇంకా కొనసాగుతూనే ఉందని, ఎరువులను పూర్తిగా ధరలు తగ్గించి రైతుల కు అప్పగించడం జరుగుతుందని, ఎరువుల కొరత తీర్చిన ఘన త బిజెపి ప్రభుత్వానికే దక్కిం దని పేర్కొన్నారు. ఏ దేశంలో కూడా రైతుల కు తక్కువ ధరకు ఎరువులు ఇవ్వడం లేదని, అది కేవలం భారతదేశం లోనే ఉందని అన్నారు. కేంద్ర ప్రభు త్వం తెలంగాణలో ఎన్నో అభి వృద్ధి పథకాలు చేపట్టినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేయ లేదని తప్పుడు ఆరోపణలు చేస్తోందని ఆయన విమర్శిం చారు. ఎన్టిపిసిలో విద్యుత్ ఉ త్పత్తి, ఎరువుల కర్మాగారం పు నరుద్ధరణ, రైల్వే కోచ్, ఇండ స్ట్రీస్ పార్కులు, ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు తెలం గాణలో చేపట్టడం జరుగుతుం దని ఆయన అన్నారు .దేశంలో అన్ని రైల్వే లైన్లను విద్యుద్దీ క రించడం జరిగిందని, పేర్కొన్నా రు. అనేక దేశాలు కూడా ఆర్థిక సంక్షోభం నుంచి బయటకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నా య ని ఇందులో భాగంగా అమెరి కా ఎదుర్కొంటున్న ఆర్థిక సం క్షోభం నుంచి బయటప డేందు కు అక్కడి ట్రంప్ ప్రభుత్వం ప్ర యత్నిస్తోందని అన్నారు. దేశం లో సుస్థిర పాలన బిజెపి కే సాధ్యమని భావించి డబుల్ ఇం జన్ సర్కార్ నే తెలంగాణాలో కోరు కుంటున్నారని అన్నారు. తెలంగాణ ర ష్ట్ర శాసన మం డలిలో ప్రశ్నించే గొంతుకలైన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కొము రయ్య లను అత్యధిక మెజారి టీతో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు పాయల శంకర్, పా ల్వాయి హరీష్ బాబు, పార్టీ జిల్లాల అద్యక్షులు రితీష్ రాథో డ్, బ్రహ్మానంద్, నాయకులు అంజిరెడ్డి, రామచంద్ర రెడ్డి, ముస్తాపూర్ అశోక్, ఎన్రాల నగేష్, అరిగెలనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

---

**- అర్ధాంతరంగా నిలిచిపోతున్న అభివృద్ధి పనులు**

**- ఆవిరై పోతున్న కోట్లాది రూపాయల ప్రజాధనం**

# అమృత్ 2.0 అందని ద్రాక్షేనా...

*ప్రజాజ్యోతి ఫిబ్రవరి 23(చెన్నూరు)*

చెన్నూరు పట్టణ కేంద్రంలో అభివృద్ధి పనులకు గ్రహణం పట్టుకుంటుంది. రెవెన్యూ అధికారులు ఎమ్మెల్యేలను తప్పుదారి పట్టిస్తూ, వివాదాస్పద స్థలాల్లోనే అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రేరేపిస్తుండగా, భాదితులు కోర్టును ఆశ్రయిస్తూ, అభివృద్ధి పనులు అర్ధాంతరంగా ఆగిపోయేలా చేస్తున్నారు. మొన్న డబుల్ బెడ్రూములు, నిన్న బస్ డిపో, నేడు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ ప్రతిష్టాత్మకంగా మున్సిపాలిటీలోని ప్రజలకు త్రాగునీరు అందించాలనే సంకల్పంతో 31కోట్ల నిధులతో చేపడుతున్న అమృత్ 2.0 పథకం పనులు కూడా అర్ధాంతరంగానే నిలిచిపోగా, అమృత్ 2.0 కూడా అందని ద్రాక్షగానే మిగిలిపోనుందా అంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ స్థలాలను అక్రమార్కులు ఆక్రమించేస్తుండగా, అభివృద్ధి పనుల నిర్మాణాలకు అక్రమార్కులు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూముల ప్రస్తావన రాకుండా ఎమ్మెల్యేలను తప్పు పట్టిస్తూ, కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా కావడానికి రెవెన్యూ అధికారులే మూల కారణం అవుతున్నారని ఆరోపణలున్నాయి. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను సైతం అక్రమార్కుల మామూళ్ళ ఆశతో రెవెన్యూ అధికారులు తప్పుదారి పట్టించి బస్ డిపో ఏర్పాటు చేయాల్సిన స్థలాన్ని ఓ మాజీ కౌన్సిలర్ కబ్జా చేసి, అమాయకులకు గుంటల రూపంలో అమ్మి సొమ్ముచేసుకోగా, అతని విషయాన్ని బాల్క సుమన్ కు చెప్పకుండా పట్టణానికి చెందిన దళితుల భూమిలో డిపో నిర్మాణ పనులు చేపట్టేలా ప్రేరేపించగా, అట్టి పనులు నేటికీ కోర్టు కేసుల కారణంగా నిలిచిపోయాయని, నేడు ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఆధ్వర్యంలో చేపట్టిన అమృత్ 2.0 పథకం కూడా అర్ధాంతరంగా నిలిచి పోతుందని, వేసవికాలానికి ముందుగానే నిర్మాణ పనులు పూర్తి చేసి, చెన్నూరు ప్రజలకు త్రాగునీరు అందించాలనే ఎమ్మెల్యే గడ్డం వివేక్ కోరిక నెరవేరకుండా పోతుందని, ఆది దశలోనే ట్యాంక్ నిర్మాణ పనులు వివాదం లేని మరో చోటుకు మారిస్తే ట్యాంక్ నిర్మాణం ఏ అడ్డంకు లేకుండా పూర్తయి పట్టణ వాసులకు త్రాగునీటి కష్టాలు తీరుతాయని, దీనిపై ఎమ్మెల్యే మరోమారు అలోచించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు సూచిస్తున్నారు. ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఇచ్చిన మాట ప్రకారం అమృత్ 2.0 పథకాన్ని పూర్తి చేసి ప్రజలకు త్రాగు నీరు అందించేందుకు కృషి చేస్తారా లేక డబుల్ బెడ్రూమ్, బస్ డిపో తరహాలోనే ట్యాంక్ నిర్మాణ పనులు అర్ధాంతరంగానే నిలిపివేస్తారా అంటూ ప్రజలు అయోమయానికి లోనవుతున్నారు.



# బాసర క్షేత్రంలో భక్తజన సందడి

## అక్షరాభ్యాస పూజల కోసం క్యూ లైన్ లో బారులు తీరిన భక్తులు అక్షరాభ్యాసాలు1104

*బాసర ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)*



బాసర ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చదువుల తల్లి కొలువైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి సన్నిధిలో భక్తుల సందోహం వేల కొంది. తెలుగు రాష్ట్రాల్లో నుండె కాకుండా మహారాష్ట్ర కర్ణాటక నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఆదివారం దశమి అమ్మవారి జన్మ నక్షత్రం మూల నక్షత్రం కలిసి రావడంతో భక్తులు పోటెత్తారు. పవిత్రమైన గోదావరి నదిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి నది తీరాన గల శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు చిన్నారుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు అర్చకులు రెండు ప్రత్యేక అక్షరాభ్యాసం మండపాలలో అక్షరాభస పూజలను జరిపించారు. ఉదయం నుండి భక్తులు అమ్మవారి అక్షరాభ్యాస దర్శన పూజలకు క్యూలైన్లో బారులు తీరారు. అమ్మవారి దర్శనానికి రెండు గంటల సమయం పట్టడంతో భక్తులు చిన్నారులు . అక్షరాభ్యాస పూజల కోసం గంటకు పైగా సమయం పట్టింది. వేల సంఖ్యలో వచ్చిన భక్తులకు క్యూలైన్లలో మంచి నీటి సరఫరా చేసిన ఆలయ పర్యవేక్షకులు డి శివరాజ్ అమ్మవారి జన్మ నక్షత్రం మూల నక్షత్రం సందర్భంగా అమ్మవారి చెంత అక్షరాభ్యాస పూజలు జరిపిస్తే చిన్నారులు ఉన్నత విద్యావంతులు అవుతారని భక్తులను దీంతో వేల సంఖ్యలో భక్తులు తమ చిన్నారులకు ఆలయ సన్నిధిలోని అక్షరాభ్యాస మండపాలలో వేద మంత్రోచ్చారణలతో అక్షరాభ్యాస పూజలు జరిపించి అమ్మ వాళ్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి అన్నదాన సత్రంలో భక్తులు అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు ఆలయ పర్యవేక్షకులు డి శివరాజ్ ఏర్పాట్లు చేశారు

## వాలా దశాబ్ది ఉత్సవాలు



*నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 23 ( ప్రజాజ్యోతి )*

వాకర్స్ అండ్ లాఫింగ్ అసోసియేషన్ నిర్మల్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు దేవేందర్రెడ్డి, అధ్యక్ష ప్రధానకార్యదర్శులు నాలం శ్రీనివాస్, సురేందర్ లు మాట్లాడుతూ నడకతో మానసిక ఉల్లాసం అలాగే నవ్వడం ద్వారా ఆయువృద్ధితో పాటు ఆయుష్షు కూడా పెరుగుతుందన్నారు. అనంతరం డిగ్రీ కళాశాల గ్రౌండ్ లో క్రీడల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా క్రికెట్, చెస్ వాలీబాల్, క్యారం పోటీల కోసం వాలా సభ్యులు పోటాపోటీగా తలపడ్డారు. త్వరలో నిర్వహించబోయే ఫైనల్ పోటీలలో గెలుపొందిన సభ్యులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వాలా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన

*లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)*



మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ఆదివారం రోజున హనుమాన్ మందిరంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రాష్ట్ర మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి హాజరై స్వామి వారి సన్నిధిలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వారిని గ్రామ వి డి సి సభ్యులు శాలువాతో సన్మానించారు. మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ తను దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈ ఆలయానికి 25 లక్షల రూపాయలను మంజూరు చేశానని అన్నారు. అలాగే మండలంలోని అనేక గ్రామాలలో ఆలయాలను మంజూరు చేసి అభివృద్ధి చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నిర్మల్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ ధర్మాజీ గారి రాజేందర్, నిర్మల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీకాంత, గ్రామ మాజీ సర్పంచులు అడిచర్ల రవి, ధ్యావత్ పోశెట్టి, మాజీ ఎంపీపీలు అద్వల రమేష్, కేశం రమేష్, అయిండ్ల భూపాల్ రెడ్డి, బిజెపి మండల కన్వీనర్ గాండ్ల చిన్నయ్య, కాంగ్రెస్ మండల కన్వీనర్ ఓడ్నాల రాజేశ్వర్, నిర్మల్ మార్కెట్ కమిటీ మెంబర్ సుంకరి సురేష్, శేఖర్, కేశం శ్రీనివాస్, లచ్చన్న, అశోక్, రాజు, ధ్యావత్ ముత్యం, దినేష్, వి డి సి సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ గడికేబాబా 149 వ జయంతి వేడుకలు



*నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 23 ( ప్రజాజ్యోతి )*

సంత్ గడికేబాబా 149వ జయంతి సందర్భంగా ఉద్యోగ రజక సంఘం ఆధ్వర్యంలో ఆదర్శనగర్ లో గల రజక సంఘ భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సంఘ నాయకులు మాట్లాడుతూ ఆయన చేసినటువంటి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం గజ్జరం, భూమన్న, లక్ష్మన్న, గంగన్న, పోతన్న సంఘ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

*లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)*



పట్ట భద్రుల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉట్నూరి నరేందర్ రెడ్డి పోటీ చేస్తున్నందున గ్రాడ్యుయేట్స్ ఓటర్లందరు మెజారిటీ ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని నిర్మల్ జిల్లా మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటెల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రోజున మండలంలో పట్ట భద్రులను ఉద్దేశించి కరపత్రాలను పంచుతు ప్రచారం చేశారు. నిరుద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 50 వేల ఉద్యోగాలను భర్తీ చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, సిరిపురం నాగేష్, బిట్లింగు రజనీకాంత్, సిరాజుద్దీన్, సమ్మెట రవి, అస్గర్, నిద్ర పోయిన ముద్రబోయిన వినేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం:ఆత్రం సుగుణ

*నార్నూర్ ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి )*

పట్టభద్రులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఆ పార్టీ ★పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ★సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ తో కలిసి నార్నూర్ మండలం కేంద్రంతో పాటు తడిహత్నూర్ గ్రామంలో పట్టభద్రులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన కొనసాగుతుందని పట్టభద్రుల సమస్యలు తీరాలంటే కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మెదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.కంటోన్మెంట్ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయటం జరిగిందని,రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకోవటం జరుగుతుందని పేర్కొన్నారు.ప్రతిపక్ష పార్టీల కల్లబొల్లి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లోకండె దేవ్ రావు,ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ స్వయం మారుతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మానే సంతోష్ జాకిరుల్ల,దస్తగిరి సంతోష్, యాదవ్ విట్టల్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సిఆర్టిల సంపూర్ణ మద్దతు

*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి)*



ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి గిరిజన సిఆర్టీ ఉపాధ్యాయులు మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గిరిజన సీఆర్టీ ఉపాధ్యాయులు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో సంపూర్ణ మద్దత్తు తెలిపారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే భారీ గా ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. గత పాలకులు ఉ ద్యోగులను పట్టించుకోకుండా గాలికి వదిలేశారన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. అనంతరం సీ ఆర్టీ ఉద్యోగులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి కరీంనగర్– మెదక్– ఆదిలాబాద్ – నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. తదనంతరం సీఆర్టీ ఉద్యోగులు వారు ఎదురుకుంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకోచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఆర్టీ ఉద్యోగుల సంఘం ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి వంశీ, రాష్ట్ర సలహాదారుడు కమలాకర్, జిల్లా సలహాదారులు జాదవ్ శ్రీనివాస్, సుంగు, మాజీ జిల్లా అధ్యక్షులు,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు శంకర్, విజేష్, ముని నా యక్, బద్దులాల్, బాపురావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మా అమెరికా పర్యటన పుస్తక ఆవిష్కరణ

డాక్టర్ లక్కరాజు నిర్మల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ డిస్ట్రిక్ట్



*బాసర ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి )*

బాసర మా అమెరికా పర్యటనను అనుభావాల గురించి ఒక పుస్తకాన్ని రాశారు . ఈ పుస్తకం అమ్మవారి సన్నిధిలో ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్ , ఆలయ పర్యవేక్షకులు శివరాజ్ ఆలయ పిఆర్ఓ నారాయణరావు పటేల్ చేతుల మీదుగా పుస్తక ఆవిష్కరణ చేశారు.

## రాజనీతి శాస్త్రంలో కొండ గోవర్ధన్ కు డాక్టరేట్

డాక్టర్ కొండ గోవర్ధన్ ను సత్కరించిన మిత్రులు



*నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 23 ( ప్రజాజ్యోతి )*

నిర్మల్ నివాసం ఉంటూ ఇచ్చోడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజనీతి శాస్త్ర లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న కొండ గోవర్ధన్ శనివారం హైదారాబాద్ లో డాక్టరెట్ పట్టా పొందారు. రాజనీతి శాస్త్రంలో ఆయన చేసిన పరిశోధనలకూ గాను ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్నారు. "పొలిటికల్ పార్టిసిపేషన్ అండ్ పొలిటికల్ అవేర్నెస్ అఫ్ గ్రాస్ రూట్ ఇన్ ఆదిలాబాద్ డిస్ట్రిక్" అనే అంశం పై ఉస్మానియా యూనివార్సిటీ ప్రొఫెసర్ నాయుడు అశోక్ మార్గదర్శనంలో విజయవంతంగా పరిశోధన పూర్తి చేశారు. నేరడిగొండ మండలంలోని మారుమూల గ్రామం గుత్పల నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్న ఆయనకు నిర్మల్ లో వారి శ్రేయోభిలాషి స్వదేశ్ పరికిపండ్ల ప్రవాసి మిత్ర కార్మిక సంఘం అధ్యక్షులు, మిత్రులు మేరుగు సాయికుమార్, తుముల శ్రీనివాస్, గంగా కిషన్, మరియు ఫసియొద్దీన్ లు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## పొన్కల్ లో శబరిమాత ఆశ్రమ గృహప్రవేశం



*మామడ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి*

మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలో ఆదివారం శబరిమాత ఆశ్రమ గృహప్రవేశం ఘనంగా నిర్వహించారు. అనంతరం హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలదాస్ మహారాజ్, అర్చకులు రవి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, యజ్ఞం చేశారు. శబరిమాత పాదపూజ చేసారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు . ఇందులో భక్తులు లక్ష్మి, రాజవ్వ, శుశిలా, నారాయణ, ముత్తావ్వ, రాధా, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆలయ పునర్నిర్మాణంలో.. ఆయన కృషి ఎనలేనిది

**-ఆయన రూటే సెపరేటు**

**-సమస్యల వాటి పరిష్కారానికి మదిలో మెదిలే పేరు ఉమేష్**

**-పలు కాలనీలలోని కుటుంబాలకు ఆర్థిక సహాయం**

**-బోథ్ లోని 12వ వార్డులో మైసమ్మ ఆలయ నిర్మాణానికి చేయూత**

**-దశాబ్దాల ఆలయ అభివృద్ధి కలను పూర్తి చేయించిన ఉమేష్**

**-మీలా ఊరికి ఒక్కడు ఉంటే చాలు గ్రామాలు ప్రగతి పథంలో**

**-అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ నీపై ఉండాలి**

**-12వ వార్డు కాలనీవాసులు**

*బోథ్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి )*

బోథ్ మండల కేంద్రంలోని 12వ వార్డులో మైసమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణంలో సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్ చేసిన కృషి తన వంతు పాత్ర ఎనలేనిదని ఆదివారం కాలనీవాసులు పేర్కొన్నారు. కాలనీవాసులు మాట్లాడుతూ దశాబ్దాలుగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోకుండా మైసమ్మ ఆలయ పునర్నిర్మాణనికి తన సొంత డబ్బులను వెచ్చించడం చాలా గొప్ప విషయమని తెలిపారు. ముఖ్యంగా ఎన్నో ఏండ్ల అమ్మవారి ఆలయ నిర్మాణ కలను పూర్తి చేయించిన ఘనత ఉమేష్ కే దక్కుతుందని ఆయన సేవలను కొనియాడారు. అలాగే సామాజిక సమస్యలే కాకుండా ఆఖరికి కుటుంబ సమస్యలలో సైతం పరిష్కరించడంలో సాధ్యమైన మేరకు పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న నిజమైన సామాజిక సేవకుడని తెలిపారు. ముఖ్యంగా అమ్మవారి అనుగ్రహం ఆశీస్సులు మీపై ఎప్పుడూ ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు కాలనీ ప్రజలు తెలియజేశారు. ఏ సమస్య అయినా సరే పట్టణ ప్రాంత పరంగా నేనున్నానంటూ ముందుకు వచ్చి తీర్చడంలో తనకు తానే సాటి అని తెలిపారు. ఏదేమైనా ఆయన రూటే సెపరేట్ అని సమస్యల ప్రతి కాలనీ ప్రజల మదిలో మెదిలే మొదటి పేరు చట్ల ఉమేష్ అని పేర్కొన్నారు. 12వ వార్డు కాలనీవాసులు ఎప్పటికీ తమ మనస్సు లలో గుర్తుంచుకుంటామని, మీరు పట్టణ అభివృద్ధికి పాటుపడుతున్న తపన మరువలేనిదని తెలిపారు. అనంతరం భక్తుల శివసత్తుల పూనకాలు యువతి యువకుల నృత్య కోలాటాలతో అంబర సంబరాలతో కోలాహోలంగా భాజా భజంత్రీల డప్పుల సప్పులతో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు నెత్తిన ఎత్తిన బోనాలతో అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు, సురేష్ వైద్య, మురళి, సిహెచ్ బ్రహ్మానందం, పోతా రెడ్డి, ఎల్ ఆర్ ఎస్, రాజు, మంచికుంట గంగాధర్, కూన రాము, కోల గంగయ్య, రమేష్, బింటు, సురేందర్, లక్ష్మణ్, హనుమాన్ యూత్ సభ్యులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.





# ఇచ్చోడ మండల వ్యవసాయ అధికారి సస్పెన్షన్

*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి )*

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల వ్యవ సాయధికారి జాదవ్ కైలాష్ పై ఎట్టకేలకు సస్పెన్షన్ వేటు వేశారు. ఈ మే రకు కలెక్టర్ రాజర్షి షా స స్పెం డ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చే శారు. చూడ మండల వ్యవ సాయ అధికారి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. జాదవ్ కైలాస్ పిచ్చోడ మండలం తో పాటు బజార్ హత్నూర్, సిరి కొండ మండలాలకు కూడా ఇ న్చార్జి వ్యవసాయాధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే తన పరిధిలో యాదవ్ కైలాస్ ఇటీవల పత్తి కొనుగోలు లో పలు అక్రమాలకు పాల్పడి నట్లు విచారణలో తేలింది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ ద్వారా ప్రభుత్వం రైతుల నుండి నేరుగా పత్తిని కొనుగోలు చేస్తుంది. కేవలం రైతుల నుండే పత్తిని కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిబంధనలను విధించింది. అయితే కొందరు వ్యాపారులు రైతుల నుండి అక్రమంగా కొనుగోలు చేసి సీసీఐకి రైతుల రూపంలో పత్తిని విక్రయించా రు. రైతులను గుర్తించేందుకు ముందుగా రైతులు వ్యవసా య అధికారి కార్యాలయంలో రిజిస్ట్రేషన్ అయి ఉండాలి. కౌలు రైతుగా కనీసం రిజిస్ట్రే షన్ అయి ఉండాలి. అదేమీ లేకుండా ఇచ్చోడ మండల వ్యవసాయ అధికారి కొందరు వ్యాపారులకు బినామీ రైతుల కు తాత్కాలిక రిజిస్ట్రేషన్ రైతు పేరిట టి ఆర్ లు జారీ చేశారు. దీంతో వ్యవసాయ అధికారుల వద్ద ఉన్న జాబితాకు, టిఆర్ లు జారీ జాబితాకు వ్యత్యా సం రావడంతో అధికారులు విచారణలు పడ్డారు. నకిలీ టీఆర్లు పెద్ద మొత్తంలో జారీ అయ్యాయని భావించి విచా రణకు అధికారులు రంగంలో దిగారు. రాష్ట్రవ్యాప్తంగా దాదా పు ఏడుగురు వ్యవసాయ మార్కెటింగ్ కార్యదర్శులు కూ డా ఈ నకిలీ టీ ఆర్ల జారీ లో పాలుపంచుకున్నారు. వారు సైతం సస్పెన్షన్ కు గురయ్యారు. ఆదిలాబాద్ జిల్లా లో ఇద్దరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శులతో పాటు ఇచ్చోడ మండల వ్యవసాయ అధికారి జాదవ్ కైలాష్ సస్పెన్ష న్ కు గురయ్యారు. పత్తి విక్ర యించడానికి తాత్కాలిక రిజి స్ట్రేషన్ నమోదయి ఉండాలి అనే నిబంధనను విధించారు. మండలం లో ఒకరి పేరు పై మరొకరి పై టీఆర్ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం, కౌలు రైతులుగా ఫర్టిలైజర్, పత్తి వ్యా పారంలో పేర్లు నమోదు చేయ డంపై విజిలెన్స్ అధికారులు విచారణ ఈ విచారణలో అక్రమాలు బయటపడడంతో విజి లెన్స్ అధికారులు సస్పెండ్ కు జిల్లా కలెక్టర్కు నివేదించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రాజ ర్శిషా ఇచ్చోడ మండల వ్యవ సాయ అధికారి జాదవ్ కైలాష్ ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు.

# సమాజ్ రత్న అవార్డు అందుకున్న బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కార్, ఎస్ ఎస్ డి జిల్లా ఇన్చార్జి సందీప్

*కొమురం భీమ్ ఆసిఫాబాద్ వాంకిడి, నవంబర్ 23( ప్రజా జ్యోతి )*

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధిలాబాద్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన సంత్ గురు రావిదాస్ జయంతి వేడుకలు సందర్భంగా వాంకిడి మండల కేంద్రానికి చెందిన భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కార్, ఎస్ ఎస్ డి జిల్లా ఇన్చార్జి దుర్గం సందీప్ లు ఈ రోజు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సమాజ్ రత్న 2024-2025 అవార్డు రాష్ట్ర అవార్డు అందుకున్నారు. అదిలాబాద్ జిల్లా కేంద్రంలో అఖిల భారతీయ అంబేద్కర్ సాహిత్య మరియు సంస్కృతి సంవార్ధన్ మహామండల్ ,మౌలిక అధికార సమాజ్ సేవ మండల అదిలాబాద్ తెలంగాణ వారు ఇచ్చిన ఈ అవార్డు ను అఖిల భారతీయ సాహిత్య అకాడమీ అధ్యక్షులు ప్రశాంత్ జి వంజారే,యవత్మాడ్ మహారాష్ట్ర, మాజీ మంత్రి జోగు రామన్న , సంత్ రావిదాస్ సేవ మండల్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రప్రకాష్ అందచేశారు.సమాజ సేవ,దళిత సంఘాల చైతన్యం,అంబేద్కర్ సంఘం,రామభాయి మహిళ మండలి,సిద్దార్థ యువజన సంఘం ద్వారా ప్రజలను చైతన్యం చేయడం తో పాటు..బుద్దుని బోధనలు, అంబేద్కర్ ఆలోచనాలను ప్రజల్లో తీసుకొని వెళ్ళడలో చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డు ఇచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రవిదాస్ రాష్ట్ర వేడుకల నిర్వహణ కమిటీ అధ్యక్షులు మధు బావాల్కర్,అఖిల భారతీయ సమతా పరిషత్ అధ్యక్షులు చంద్రాప్రకాష్ ,అల్ ఇండియా పర్సనల్ లా బోర్డు ఉపా అధ్యక్షులు మనోజ్ ఛాపాని (అమరావతి), మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెట్లులే సుకుమార్ పాల్గొన్నారు.





# నేతకాని మహార్ సేవా సంఘ నేతకాని జిల్లా నూతన కమిటీ

*బెల్లంపల్లి, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి)*




మంచిర్యాల జిల్లా 100 ఫీట్ రోడ్ భగత్ సింగ్ నగర్ సున్నంబట్టి నేతకాని మహార్ సేవా సంఘం డా"అంబేద్కర్ భవనంలో నేతకాని మహర్ సేవా సంఘం ఆధ్వర్యంలో డా"అంబేద్కర్ ఆలోచన ఆశయాలతో సమాజం పట్ల సరైన అవగాహన సామాజిక స్పృహ వున్న వారితో అన్ని మండలాల ప్రతినిత్యం వుండేలా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కమిటీగా రాష్ట్ర అధ్యక్షులు దుర్గం స్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సిద్ధార్థ రాంమ్మూర్తి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకొని వారందరికీ నియామక పత్రాలు అందించారు.నేతకాని మహార్ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు గుమాస శ్రీకాంత్, ప్రాధన కార్యదర్శిగా దాగం వలిహైదర్, వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి రాజ్ కుమార్, అధికార ప్రతినిధిగా తాళ్ళపల్లి రాజలింగు, మరియు జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఆకుదారి రమేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి ని అవమానం

### కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ క్షమాపన చెప్పాలి

### ఆదిలాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ డిమాండ్

*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి)*

ఆసిఫాబాద్ లో శనివారం అధికారికంగా సంత్ సేవాలాల్ జయంతి సభా కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మిని చైర్మన్ గా ప్రభుత్వం నియమించింది. దానికి అధికారులు ప్రోటో కాల్ పాటించకుండా ఎమ్మెల్యే ని సభా వేదిక పైకి ఆహ్వానించకుండా అవమానించారు. ఈ పద్దతి సరైనది కాదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అదిలాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం నార్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి కి జరిగిన అవమానానికి బాధ్యత వహిస్తూ సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ లు క్షమాపణలు చెప్పాలని ఆదిలాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ డిమాండ్ చేశారు. క్షమాపన చెప్పకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీరాం నాయక్, పిఏసిఎస్ చైర్మన్ సురేస్ ఆడే, టౌన్ ప్రెసిడెంట్ ఫిరోజ్, మాజీ ఎంపిటిసి సభ్యుడు రాథోడ్ రమేష్, లోకండే చంద్ర శేఖర్, రాథోడ్ సుభాష్, మాజీ సర్పంచ్ రామేశ్వర్, దిలీప్, జితేందర్, బాబాఖాన్, శివాజీ, మోహన్, అలప్ ఖాన్, అక్తర్, సమి, ముక్త డాక్టర్ మనోజ్, అశోక్, యోగేష్, దేవ్ రావ్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి ఒకరు మృతి ఒకరికి గాయాలు

*మందమర్రి , ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి ):*



మందమర్రి జాతీయ రహదారి పైన బైక్ అదుపు తప్పి ఒకరు మృతి చెందగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది.వివరాల్లోకి వెళ్తే మందమర్రి యాపల్ ప్రాంతానికి చెందిన ముగ్ధం, షేక్ జిలాని ఇద్దరు అన్నదమ్ములు కేకేఓసీలో లారీ డ్రైవర్లుగా పనిచేస్తారు ఇద్దరు తమ ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం మంచిర్యాలకి వెళ్లి తిరిగి మందమర్రికి వస్తున్న క్రమంలో ఫ్లైఓవర్ పైన షేక్ జిలాని డ్రైవింగ్ చేస్తున్న బైక్ అదుపుతప్పి కుడివైపు ఉన్న డివైడర్ ని ఢీకొట్టడంతో బండి నడుపుతున్న షేక్ జిలాని అక్కడికక్కడే మృతి చెందాడు.వెనకాల కూర్చున్న షేక్ ముగ్దాం కి తీవ్ర గాయాలు కాగా మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ సంఘటన స్థలానికి చేరుకుని బెల్లంపల్లిలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.మృతునికి వివాహం కాలేదు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నిదాలకంటే-అన్నదానం గొప్పది



*బెల్లంపల్లి, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి)*

మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం ఆదివారం రోజున కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ ప్రాంతంలో అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ దాసి రమదేవి జ్ఞాపకార్థంగా దాతలు శ్రీమతి శ్రీ దాసి ఉమాదేవి–సదానందం పూర్తి సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు,బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 316వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. దాతల కుటుంబ సభ్యులు దాసి ఉమాదేవి –సదానందం, అజయ్, రాజేందర్, మేకల మల్లేష్, చిలుముల మల్లేష్, క్యాతన్ శ్రీనివాస్ అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,యం.డి యుసుఫ్, లింగ మూర్తి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## తెలంగాణ జన సమితి పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్సీకి మద్దతు



*బెల్లంపల్లి, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి)*

తెలంగాణ జన సమితి పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మందుగుల హరిప్రసాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ పార్టీ మద్దతు కాంగ్రెస్ పార్టీకి చెందిన నరేందర్ రెడ్డి కి తెలుపుతున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ కోదండరాం రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రేటరీ బి. బాబన్న, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఎన్. రాంచెంద్రారెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల శ్రీనివాస్, జిల్లా సభ్యులు నీరటి రాజన్న ల ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

## కరాటే పోటీలు

*మందమర్రి , ఫిబ్రవరి 23 ( ప్రజాజ్యోతి ):*

మందమర్రి పట్టణంలోని సి.ఐ.ఎస్.ఎఫ్ బ్యారెక్స్ వేదికగా ఆదివారం కరాటే పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అలాగే దారా రవి సాగర్ రజిని దంపతులు పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ గౌడ్, రవి సాగర్ లు మాట్లాడుతూ విద్యార్థుల యొక్క భవిష్యత్తు ఎదుగుదలకు క్రీడలు ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రతీ తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్న బిజెపి ప్రభుత్వంలో ప్రతి పాఠశాలలో కరాటేను విద్యార్థులకు నేర్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రంగు శ్రీనివాస్, మాయ రమేష్, అక్కల రమేష్, దుర్గం అశోక్, దీక్షితులు, సప్పిడి నరేష్, కరాటే మాస్టర్లు హరికృష్ణ, భూమయ్య, సంతోష, పోచంపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష



*బోథ్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)*

బోథ్ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఆదివారం గురుకుల ఐదవ తరగతి ప్రవేశానికి పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జి సంగీత డివో అసుమతి తెలిపిన వివరాల ప్రకారం పరీక్ష సమయానికి గంట ముందే విద్యార్థులు చేరుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా మొత్తం 778 విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 19 మంది గైర్ హాజరైనట్లు ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే పరీక్షలు ప్రశాంతంగా సజావుగా సాగినట్లు తెలియజేశారు.

## స్వచ్ఛత ప్రవక్త,అంటరాని తనం మూఢనమ్మకాలను పారద్రోలేందుకు కృషి చేసిన సంత్ గాడ్గే బాబా



*వాంకిడి, ఫిబ్రవరి23( ప్రజా జ్యోతి )*

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం కర్మయోగి భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ తెలిపారు.ఆదివారం వాంకిడి జేత్వాన్ బుద్ద విహార్ లో అంబేద్కర్ సంఘం నాయకుల ఆద్వర్యంలో గాడ్గే బాబా 149వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా గాడ్గే బాబా చిత్రపటం వద్ద బుద్ద వందన నిర్వించి నివాళులర్పించారు. బాబా తన జీవితాంతం సమాజహితం కోసం పాటుపడ్డారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సినిమా నుంచి సమాజంలో సంపూర్ణ గౌరవం లభించే విధంగా అనేక పాఠశాలలో ఏర్పాటుచేసి వాటికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాఠశాలలుగా పేరు పెట్టారని ఆయన తెలిపారు. గాడికే బాబా సంఘ సంస్కరణ కార్యక్రమాలను చూసి అంబేద్కర్ సైతం తన సమావేశాలకు ఆహ్వానించేవారని,జంతు బలి ఇచ్చే ఆచారాన్ని సమాజం నుంచి తరిమేసేందుకు కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకలు విజయ్,సందీప్ , ప్రతాప్, రోషన్, చింటూ,రమేష్ ప్రకాష్, ఇంద్రజిత్, భిమరావు , నాగ్ సేన్ ఉప్రే,తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ రాష్ట్ర అధ్యక్షునికి అవార్డు

*జన్నారం ఫిబ్రవరి 23( ప్రజా జ్యోతి)*

ఈ నెల 22, 23 తేదీల్లో రాజస్థాన్ రాష్ట్రం లోని ఉదయపూర్ లో జరిగిన సీనియర్ సిటిజన్స్ కాంఫిడెరేషన్ జాతీయ సదస్సు లొ రాజస్థాన్ గవర్నర్ చేతులమీదుగ సిటిజెన్స్ కు ఉత్తమ సేవలు అందించినదుకు గాను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్యకు అవార్డు అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణనుండి శ్రీ పి. విశ్వనాధం దేవుడాస్ దేశపాండే ఉపాధ్యక్షులు, ఎం రాజన్న కార్యదర్శి సైండ్ల మొండయ్య, సంయుక్త కార్యదర్శి పి దయానంద్, రాష్ట్ర కోశాధికారి, ప్రతినిధులు గోపి సత్యనారాయణ బోనగిరి రాజరెడ్డి కోయాల్కర్, నారాయణ కొనరెడ్డి మల్లారెడ్డి, ఈగ సత్యనారాయణ,శ్రీనివాస చారీ,పళ్ళ సత్యనారాయణ, రామ్ కుల్కర్ని కళ్యాణి కుట్టి, పి కస్తూరి పుష్పలత, ఏ సువర్ణ పాల్గొన్నారు.

